janodaya

# జనోదయ

RNI No - APTEL/2022/81596

కరీంనగర్ శుక్రవారం 20.03.2026 సంపుటి : 03 సంచిక : 104 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Friday 20.03.2026 Volume: 03 Issue 104 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

ఆహార కల్తీ నియంత్రణపై

## పోలీస్ శాఖ నజర్

నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక కొత్త విభాగం ఏర్పాటు



2లో..



# ప్రమాదకర మలుపులో..

# యుద్ధం

2లో..

- గల్ఫ్ గ్యాస్ ఫీల్డ్‌లపై క్షిపణులతో విరుచుకుపడ్డ ఇరాన్
- ఖతార్‌లోని రాస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం ధ్వంసం
- సౌదీ, యూఏఈలోని కేంద్రాలపైనా భారీ దాడులు
- అనేక చమురు రిఫైనరీల్లో ఆగిన ఇంధన ఉత్పత్తి
- హెర్మూజ్ జలసంధి సమీపంలో నౌకల పేల్చివేత
- 'పార్స్'పై ఇజ్రాయెల్ దాడికి ఇరాన్ ప్రతీకారం
- అవసరమైతే ఇరాన్‌పై సైనిక చర్య: సౌదీ ఆరేబియా
- ఇరాన్ వెంటనే మాపై దాడులు ఆపాలి: అరబ్ దేశాలు

## యుద్ధ కేంద్రాలుగా గ్యాస్ క్షేత్రాలు



### పశ్చిమాసియాలో యుద్ధం ప్రపంచ ఇంధన సంక్షోభ భయం

పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇప్పటికే ప్రపంచ దేశాల్లో ఇంధన సంక్షోభ భయాలు నెలకొన్న వేళ యుద్ధం ప్రమాదకర మలుపు తిరిగింది. గ్యాస్ క్షేత్రాలు యుద్ధ క్షేత్రాలుగా మారడం ఆందోళన కలిగిస్తున్నది. బుధవారం ఇరాన్‌లోని అత్యంత ప్రధానమైన పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి చేయడంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని గ్యాస్ క్షేత్రాలే లక్ష్యంగా గురువారం విరుచుకుపడింది. ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్‌ఎన్‌జీ ఫెసిలిటీ అయిన రాస్ లఫాన్‌పై క్షిపణుల వర్షం కురిపించింది. ఎర్ర సముద్రంలోని సౌదీ రిఫైనరీపైనా దాడి చేసింది. రెండు కువైటీ చమురు రిఫైనరీలను దగ్ధం చేసింది. తన ప్రధాన సహజ వాయువు క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారంగా ఇరాన్ ఈ దాడులకు తెగబడింది.

### ఎల్పీజీ కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం : కేంద్రం



ఎన్ని అవాంతరాలు ఉన్నప్పటికీ ప్రజలకు ఎల్పీజీ కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు పేర్కొంది. బుధవారం దేశవ్యాప్తంగా 6 వేల ప్రాంతాల్లో దాడులు జరిగాయని వెల్లడించింది. అలాగే ప్రజలు ఎల్పీజీకి బదులుగా పీఎన్జీ కనెక్షన్లను తీసుకోవాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది .పీఎన్జీ సదుపాయాలను విస్తరించే రాష్ట్రాలకు అదనంగా 10 శాతం కమర్షియల్ ఎల్పీజీ కేటాయిస్తామని కేంద్రం పేర్కొంది. దేశంలో ఆన్‌లైన్ బుకింగ్‌లు 94 శాతం పెరిగాయని, ప్రస్తుతానికి ఎల్పీజీ సిలిండర్ల సరఫరా సాధారణ స్థాయిలోనే ఉందని తెలిపింది. అలాగే దేశంలోని చమురు, గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. వాటి వద్ద ఉన్న నిల్వలు, ఉత్పత్తి, వినియోగం, దిగుమతులకు సంబంధించిన సమచారాన్ని షేర్ చేయాలని ఆదేశించింది .ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో పెట్రోల్, సహజ వాయువు సరఫరా గొలుసును పర్యవేక్షించేందుకు ఒక కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్టు కేంద్రం ప్రకటించింది. చమురు, గ్యాస్ కంపెనీలు ఈ సమచారాన్ని పెట్రోల్ ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్‌కు ఇవ్వాలని సూచించింది.

# రైతును రాజును చేయడమే లక్ష్యం



ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### సీఎం రేవంత్ రెడ్డి

2లో..

ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం..

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నాం..ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది

# నేడే బడ్జెట్

## రూ.3.29లక్షల కోట్ల అంచనాలతో పద్దు



సీఎం రేవంత్‌రెడ్డి చేతిలో ఉన్న విద్యాశాఖకు ఈసారి బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయిస్తారో? అన్న దానిపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. వాస్తవంగా విజన్-2034, విజన్-2047 డాక్యుమెంట్‌పైనే ముఖ్యమంత్రి ఫోకస్ చేసినట్టు అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

నిరుడు రూ.3.04 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. ఈసారి మరో రూ.24 వేల కోట్లను అధికంగానే కలిపి ప్రవేశపెట్టనున్నదన్న చర్చ జరుగుతున్నది. దీంతో ఈసారి బడ్జెట్ రూ.3.29 లక్షల కోట్ల వరకు ఉండొచ్చని భావిస్తున్నారు.

### విజన్-2034 పేరిట బడ్జెట్‌కు రూపకల్పన
### నేడు ఉదయం క్యాబినెట్ భేటీలో ఆమోదం
### శాసనసభలో భట్టి.. మండలిలో దుద్దిళ్ల పద్దు

**హైదరాబాద్, మార్చి 19 :**

తెలంగాణ రాష్ట్ర 2026-27 ఆర్థిక బడ్జెట్‌ను నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు పూర్తిచేసింది. మొత్తం రూ.3.29 లక్షల కోట్లతో పద్దును ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు ఆర్థికశాఖ అధికారుల్లో చర్చ జరుగుతున్నది. ఈ బడ్జెట్‌పై శుక్రవారం ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్‌రెడ్డి అధ్య క్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరు గనున్నది. ఈ భేటీలోనే ఈ బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలుపనున్నది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతారు. శాసనమండలిలో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకురానున్నారు.

# ప్రమాదకర మలుపులో
# పశ్చిమాసియా యుద్ధం

- గల్ఫ్ గ్యాస్ ఫీల్డ్‌లపై క్షిపణులతో విరుచుకుపడ్డ ఇరాన్
- ఖతార్‌లోని రాస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం ధ్వంసం
- సౌదీ, యూఏఈలోని కేంద్రాలపైనా భారీ దాడులు
- అనేక చమురు రిఫైనరీల్లో ఆగిన ఇంధన ఉత్పత్తి
- హొర్ముజ్ జలసంధి సమీపంలో నౌకల పేల్చివేత
- 'పార్స్'పై ఇజ్రాయెల్ దాడికి ఇరాన్ ప్రతీకారం
- అవసరమైతే ఇరాన్‌పై సైనిక చర్య: సౌదీ ఆరేబియా
- ఇరాన్ వెంటనే మాపై దాడులు ఆపాలి: అరబ్ దేశాలు

**న్యూఢిల్లీ, మార్చి 19 :** పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇప్పటికే ప్రపంచ దేశాల్లో ఇంధన సంక్షోభ భయాలు నెలకొన్న వేళ యుద్ధం ప్రమాదకర మలుపు తిరిగింది. గ్యాస్ క్షేత్రాలు యుద్ధ క్షేత్రాలుగా మారడం ఆందోళన కలిగిస్తున్నది. బుధవారం ఇరాన్‌లోని అత్యంత ప్రధానమైన పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి చేయడంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని గ్యాస్ క్షేత్రాలే లక్ష్యంగా గురువారం విరుచుకుపడింది. ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ ఫెసిలిటీ అయిన రాస్ లఫాన్‌పై క్షిపణుల వర్షం కురిపించింది. ఎర్ర సముద్రంలోని సౌదీ రిఫైనరీపైనా దాడి చేసింది. రెండు కువైటీ చమురు రిఫైనరీలను దగ్ధం చేసింది. తన ప్రధాన సహజ వాయువు క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారంగా ఇరాన్ ఈ దాడులకు తెగబడింది. పశ్చిమాసియాలో యుద్ధం ప్రపంచ ఇంధన సంక్షోభ భయాలను పెంచడంతో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్ 114 డాలర్లకు చేరుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు సమీపంలో ఓ నౌక తగలబడి పోగా ఖతార్‌కు సమీపంలో మరో నౌక ధ్వంసమైంది. హొర్ముజ్ జలసంధి గుండా నౌకల రవాణాపై ఆంక్షలు విధించిన ఇరాన్ అమెరికా రక్షణ బలగాలకు ఆశ్రయమిస్తున్న దేశాలపై దాడులు చేస్తామని ఇదివరకే హెచ్చరించింది. హొర్ముజ్ జలసంధి మార్గాన్ని నివారించడానికి ఎర్ర సముద్రం మీదుగా నౌకలను తరలించడానికి సౌదీ అరేబియా పెద్ద ఎత్తున చమురును పంపింగ్ చేస్తున్నది.అయితే ఎర్ర సముద్రం రేవు నగరం యాన్బులోని ఎంఆర్ఈఎఫ్ రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి జరపడంతో ఆ మార్గంలో భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఇరాన్ క్షిపణులు దాడి చేయడంతో మంటల్లో చిక్కుకున్న ప్రధాన ఎల్ఎన్‌జీ సదుపాయాన్ని అగ్నిమాపక శకటాలతో కాపాడినట్లు ప్రపంచ మార్కెట్లకు లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్‌ను సరఫరా చేసే ఖతార్ తెలిపింది. గతంలో జరిగిన దాడుల తర్వాత అక్కడ ఉత్పత్తి నిలిచి పోయినప్పటికీ ప్రస్తుత దాడులు భారీ నష్టాన్ని చేకూర్చినట్లు ఖతార్ పేర్కొన్నది. ఇరాన్ యుద్ధం ముగిసినా ఖతార్ నుంచి ప్రపంచ మార్కెట్‌కు ఎల్ఎన్‌జీ సరఫరా ఇప్పట్లో జరిగే అవకాశం లేదు. కువైట్‌లోని మీనా అల్ అహ్మదీ రిఫైనరీపై కూడా ఇరాన్ డ్రోన్ జరిగింది. మంటలు చెలరేగినప్పటికీ ప్రాణనష్టం వాటిల్లలేదని కునా వార్తాసంస్థ తెలిపింది. పశ్చిమాసియాలోనే అతి పెద్ద రిఫైనరీలో ఒకటైన ఇందులో రోజుకు 7.30 లక్షల బ్యారెళ్ల పెట్రోలియం ఉత్పత్తి జరుగుతుంది. డ్రోన్ దాడి జరిగిన తర్వాత సమీపంలోని మీనా అబ్దుల్లా రిఫైనరీలో మంటలు చెలరేగాయని అధికారులు చెప్పారు. బుధవారం రాత్రి ఇరాన్ జరిపిన భీకర దాడుల కారణంగా హబ్షన్ గ్యాస్ సదుపాయం, బాబ్ క్షేత్రంలో కార్యకలాపాలను మూసివేయవలసి వచ్చిందని అబూ ధాబీ తెలిపింది. ఇంధన సదుపాయాలపై ఇరాన్ దాడులను గల్ఫ్ దేశాలు తీవ్రంగా ఖండించాయి.గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్‌లో నిరవధికంగా క్షిపణి హెచ్చరిక సైరన్లు మార్మోగుతున్నాయి. ఇరానియన్ దాడులను ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ ఖండించాయి. తమ దేశంపై ఉన్న కొద్దిపాటి విశ్వాసం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని సౌదీ అరేబియాకు చెందిన ఓ దౌత్యవేత్త వ్యాఖ్యానించారు. అయితే ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గడం లేదు. రియాద్, తూర్పు ప్రావిన్సులో ఆరు డ్రోన్లను సౌదీ అడ్డుకుంది. అయితే సమ్రీ రిఫైనరీపై ఇరాన్ జరిపిన దాడి భారీ నష్టాన్ని చేకూర్చినట్లు సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఇజ్రాయెల్‌లో అనేక ప్రాంతాలపై ఇరాన్ క్షిపణి దాడులు సాగిస్తుండగా లక్షలాది మంది ఇండ్లను వీడి సహాయక శిబిరాల్లో తలదాచుకున్నారు. అనేక భవనాలు ధ్వంసం కాగా ప్రాణ నష్టం పెద్దగా లేదు. తన సౌత్ పార్స్ సహజ వాయువు క్షేత్రంపై ఇజ్రాయెల్ జరిపిన దాడికి ప్రతీకారంగా ఇరాన్ గల్ఫ్, అరబ్ దేశాలపై భీకర దాడులకు పాల్పడు తున్నది. ఇరాన్‌లో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిలో 80 శాతం సహజ వాయువు ద్వారానే వస్తున్నట్లు పారిస్‌కు చెందిన అంతర్జాతీయ ఇంధన సంస్థ తెలిపింది. ఇజ్రాయెల్ జరిపిన దాడి నేరుగా ఇరాన్ విద్యుత్తు సరఫరాలపై



ప్రభావం చూపుతున్నది. సౌత్ పార్స్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ నియంత్రణలేని పర్యవసానాలకు ఇది దారి తీస్తుందని హెచ్చరించారు.

### ఇరాన్ తక్షణం దాడులు ఆపాలి

12 అరబ్, ఇస్లామిక్ దేశాల సంయుక్త ప్రకటన తక్షణమే తమపై ఇరాన్ దాడులు ఆపాలని గల్ఫ్ దేశాలు గురువారం విజ్ఞప్తి చేశాయి. అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలని 12 గల్ఫ్, ఇస్లామిక్ దేశాల విదేశాంగ మంత్రులు ఓ సంయుక్త ప్రకటనలో ఇరాన్‌ను కోరారు. కాగా, అవసరమని భావిస్తే ఇరాన్‌పై సైనిక చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని సౌదీ అరేబియా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికా తన భూభాగంపై చేసిన దాడులకు ప్రతీకారంగా ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడులు చేసింది. ఈ గల్ఫ్ దేశాల నుంచి తనపై దాడులకు పాల్పడితే దాన్ని అమెరికన్ భూభాగంగా తాను పరిగణిస్తానని ఇరాన్ ప్రకటించింది. కాగా, నివాస ప్రాంతాలు, చమురు సదుపాయాలు, ఉప్పు నీటిని మంచినీరుగా మార్చే ప్లాంట్లు, విమానాశ్రయాలు, నివాస భవనాలు, దౌత్య కార్యాలయాలతోసహా పౌర ప్రాంతాలపై ఇరాన్ దాడులు చేస్తున్నదని సంయుక్త ప్రకటనలో గల్ఫ్, ఇస్లామిక్ దేశాలు పేర్కొన్నాయి. అజర్‌బైజాన్, బహ్రెయిన్, ఈజిప్టు, జోర్డాన్, కువైట్, లెబనాన్, పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, సిరియా, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన విదేశాంగ మంత్రులు ఈ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు. కాగా, మరో ప్రకటనలో సౌదీ అరేబియా ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. అరబ్, ఇస్లామిక్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం తర్వాత సౌదీ విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైజలల్ బిన్ ఫర్హాన్ ఓ ప్రకటన విడుదల చేస్తూ పలువురు దౌత్యవేత్తలు సమావేశమైన రోజున రియాద్‌పై ఇరాన్ దాడి యాదృచ్ఛికం కాదని చెప్పారు.




# రైతును రాజును చేయడమే లక్ష్యం

- సీఎం రేవంత్ రెడ్డి
- ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం
- రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నాం
- ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది

**హైదరాబాద్, మార్చి 19:** ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామన్నారు.దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించడం మనకు గర్వకారణమని తెలిపారు. తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే అని.. అందుకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశామని సీఎం వెల్లడించారు. రూ.18 వేల కోట్లు రైతుభరోసా కోసం ఖర్చు చేశామని తెలిపారు. ఈ నెల 22న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నామని చెప్పారు. ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు హాజరయ్యారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..
# విప్‌ల నియామకం..



**హైదరాబాద్, మార్చి 19 :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. శాసనసభ, శాసనమండలి రెండింటిలోనూ సమన్వయం కోసం ప్రభుత్వ విప్‌లను నియమిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో ప్రభుత్వం తరఫున గొంతుక వినిపించేందుకు, ఎమ్మెల్యేలను ఏకం చేసేందుకు ముగ్గురు సీనియర్ నాయకులను విప్‌లుగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. వీరిలో వేముల వీరేశం (నకిరేకల్ ఎమ్మెల్యే), విజయ రమణారావు (పెద్దపల్లి ఎమ్మెల్యే), యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే) ఉన్నారు.శాసనమండలిలో ప్రభుత్వ పక్షాన సభ్యులను సమన్వయం చేసేందుకు ఇద్దరు ఎమ్మెల్సీలకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. వారిలో అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ ఉన్నారు. సభలో కీలక బిల్లులు ప్రవేశపెట్టినప్పుడు సభ్యులందరూ హాజరయ్యేలా చూడటం వీరి ప్రధాన విధి.

## ఆహార కల్తీ నియంత్రణపై
# పోలీస్ శాఖ నజర్

**నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక కొత్త విభాగం ఏర్పాటు**




**హైదరాబాద్:** ఆహార కల్తీ సమస్యలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక కొత్త విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ టమ్‌కు హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైవ్‌లెన్స్ టీమ్ అని పేరుపెట్టారు. ఈ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లో మొత్తం 28 మంది సభ్యులు ఉన్నారు. ఆహార కల్తీపై నిఘా పెట్టడం, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం ఈ టీమ్ ప్రధాన బాధ్యతలు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తుంది. రెస్టారెంట్లు, హోటళ్లు, ఆహార తయారీ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.

## స్మైలింగ్ డిప్రెషన్

# కనిపించని మానసిక పోరాటం

**జనోదయ, గ్రేటర్ హైదరాబాద్**

ఇప్పటి వేగవంతమైన జీవితంలో చాలా మంది తమ నిజమైన భావాలను బయ టకు చూపకుండా నవ్వుతూ దాచేస్తున్నా రు. సోషల్ మీడియా చూస్తే అందరి జీవితం విజయాలతో సంతోషం నిండి నట్టు కనిపిస్తుంది. కానీ ఆ నవ్వుల వెనుక చాలా మంది మానసిక ఒత్తిడి, ఒంటరితనం, నిరాశ వంటి సమస్యల ను అనుభవిస్తున్నారు. మానసిక నిపు ణులు ఈ పరిస్థితిని "స్మైలింగ్ డిప్రె షన్" అని పిలుస్తున్నారు.

స్మైలింగ్ డిప్రెషన్ ఉన్న వ్యక్తులు బయ టకు చూస్తే సాధారణంగా ఉత్సాహంగా కనిపిస్తారు. వారు తమ బాధ్యతలను నిర్వహిస్తారు. ఇతరులతో మాట్లాడతారు కానీ వారి మనసులో మాత్రం బాధ, ఖాళీ భావన, అలసట దాగి ఉంటుంది. అందుకే ఈ సమస్యను గుర్తించడం చాలా కష్టం.

**గణాంకాలు చెప్పే నిజం:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూ హెచ్ ఓ )ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 28 కోట్లకు పైగా మందీ డిప్రెషన్‌తో బాధ పడుతున్నారు. భారతదేశంలో ప్రతి ఏడుగురిలో ఒకరు జీవితంలో ఏదో ఒక సమయంలో మానసిక ఒత్తిడిని , డిప్రెషన్‌ని అనుభవిస్తున్నారు. యువతలో ఈ సమస్య మరింత ఎక్కు వగా కనిపిస్తుంది. చదువుల ఒత్తిడి, ఉద్యోగ పోటీ, ఆర్థిక సమస్యలు, సోషల్ మీడియా పోలికలు – ఇవన్నీ మానసిక ఒత్తిడిని డిప్రెషన్ ని ఎక్కువగా పెంచుతున్నాయి.

**పోలికల సంస్కృతి – ఒక ప్రధాన కారణం:**

ఇప్పటి సమాజంలో సోషల్ మీడియా ప్రభావం చాలా ఎక్కువ. ఇతరుల విజ యాలు, ఆనందం చూస్తూ చాలామంది తమ జీవితాలను తక్కువగా భావించడం ప్రారంభిస్తున్నారు.

"అందరూ సంతోషంగా ఉన్నారు.... నేను మాత్రమే కష్టాల్లో ఉన్నాను" అనే భావన మనసులో పెరుగుతుంది. ఈ భావన వల్ల వారు తమ మనసులోని బాధలు బయటకు చెప్పకుండా నవ్వుతో దాచుకుంటారు.మానసిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, భావాలలో ఇలా దాచుకోవడం వల్ల కాలక్రమేణా ఆం దోళన మానసిక అలసట, తీవ్రమైన డిప్రెషన్ వచ్చే అవకాశం ఉంటుంది.

**ఒక చిన్న నిజ జీవిత ఉదాహరణ:**

రాహుల్ (పేరు మార్చబడింది) 19 సంవత్సరాల కళాశాల విద్యార్థి. కాలే జీలో అతను ఎప్పుడూ నవ్వుతూ ఉండేవాడు. స్నేహితులకు సహాయం చేసే వ్యక్తిగా అందరికీ తెలుసు. చదు వులో కూడా మంచి మార్కులు తెచ్చు కునే వాడు. కానీ ఇంట్లో అతను తీ వ్రమైన ఒత్తిడిని అనుభవించేవాడు. కుటుంబం అతనిపై పెద్ద అంచనాలను పెట్టుకుంది. తన తోటి విద్యార్థులతో పోల్చుకుంటూ తను వారిలాగా లేనని బాధపడుతూ ఉండేవాడు.కొంతకాలానికి అతనికి నిద్ర సమస్యలు, అలసట, ఆస క్తి తగ్గడం వంటి లక్షణాలు కనిపించాయి. చివరకు అతను నా దగ్గరికి వచ్చిన తర్వాత తన భావాలను బయ టపెట్టాడు. కౌన్సిలింగ్ ద్వారా అతను తన భావాలను అర్థం చేసుకొని ఒత్తిడిని జయించడం నేర్చుకున్నాడు.

**గమనించాల్సిన సంకేతాలు:**

స్మైలింగ్ డిప్రెషన్ ఉన్న వారిలో కొన్ని సంకేతాలు కనిపించ వచ్చు.ఎప్పుడూ అలసటగా అనిపించడం

నిద్ర సమస్యలు

ఆకస్మిక కోపం లేదా చిరాకు

ఇష్టమైన పనులపై ఆసక్తి తగ్గడం

ఒంటరిగా ఉండాలని అనిపించడం

ఈ లక్షణాలను నిర్లక్ష్యం



చేయకుండా గమనించడం చాలా ముఖ్యం.

**మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడాలి:**

మన సమాజంలో మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడడంలో ఇంకా సంకోచం ఉంది. కానీ భావాలను వ్యక్తపరచడం బలహీనత కాదు. శరీ రానికి జ్వరం వచ్చినప్పుడు డాక్టర్ని కలిసినట్లే మనసుకి బాధ కలిగినప్పుడు మానసిక నిపుణులను కలవడం అంతే ముఖ్యం.

కుటుంబ సభ్యులు స్నేహితులు ఒకరి మాట ఒకరు వినడము, అర్థం చేసుకోవడం చాలా అవసరం. కొన్నిసార్లు ఒక చిన్న సానుభూతి మాట కూడా ఒక వ్యక్తికి పెద్ద సహాయం అవుతుంది.

**ముగింపు:**

చాలాసార్లు మనం చూసే నవ్వుల వెనక కనిపించని మౌన పోరాటం దాగి ఉంటుంది. అందుకే మన చుట్టూ ఉన్న వారి భావాలను గమనించడం, అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

నిజమైన సంతోషం అనేది మన భావాలను అంగీకరించడం , అవసరమైనప్పుడు సహాయం కోరడం లోనే ఉంటుంది.

"భావాలను దాచడం బలం కాదు... వాటిని వ్యక్తపరచడం నిజమైన ధైర్యం."

రచన
**శ్రీమతి రాధిక సోమ**
**మానసిక నిపుణురాలు**
**సెరెనటి స్పేస్ కౌన్సిలింగ్ సెంటర్**



## మామిడిగట్టులో విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**జనోదయ మందమర్రి మార్చి 19:**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో అవు మృతి చెందిన ఘటన మండలంలోని మామిడిగట్టు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు కందుల భూమయ్యకు చెందిన అవు పశు గ్రాసం మేత కోసం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు సంబంధించిన విద్యుత్ తీగలు తగిలి అవు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన అవు విలువ 40 వేల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదు కోవాలని బాధిత రైతు కోరాడు. ఇదిలా ఉండగా అవు మృతి సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సుంకరి దివ్య – సతీష్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదతీరును పరిశీలించి బాధిత రైతును పరామర్శించారు.అనంతరం ప్రమాద సమాచారాన్ని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన విద్యుత్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

# ఘనంగా ఉగాది వేడుకలు




**జనోదయ, మందమర్రి మార్చి 19:**

ప్రభావనామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని గురువారం పట్టణం, మండలం లోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు తమ ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలను అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారుచేసి సేవించారు. పర్వదినం సందర్భంగా పిండివంటలతో పట్టణం, గ్రామాలు ఘుమఘుమ లాడాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణం, మండలంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు, భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా అర్చకులు వేద పండితులు నూతన సంవత్సర పంచాంగ శ్రవణాన్ని గావించారు.

జనోదయ



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

జనోదయ : మందమర్రి

పరాభవ నామ ఉగాది పర్వదినం వేడుకలు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని మార్కెట్ ప్రాంతంలో గురువారం కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉగాది పచ్చడి, భక్షాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్ ,పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు బండి సదానందం, పట్టణ సిఐ పర్స రమేష్ లు మాట్లాడారు. తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పండుగను ప్రజలందరూ సుఖశాంతులతో జరుపుకోవాలని, అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతుణ్ణి కోరారు. పట్టణ ప్రజలు ఉగాది పండుగతో పాటు అన్ని పండుగలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సా హాలతో జరుపు కోవాలని సిఐ రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థ ఎస్సై నరేష్,కాంగ్రెస్ నాయకులు గుడ్ల రమేష్, మంద తిరుమల్ రెడ్డి,ఆకారం రమేష్, రాయబారపు కిరణ్,బండి శంకర్, తుంగపిండి రాజేష్ కుమార్,నామని ముత్తయ్య, ఇసాక్,ఎర్ర రాజు, నేరువట్ల శ్రీనివాస్ మహిళ నాయకురాలు గడ్డం రజనీ లు పాల్గొన్నారు.







# మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన సూరయ్యపల్లె గ్రామస్తులు





జనోదయ : మంథని

మంథని మండలం సూరయ్య పల్లి గ్రామ శివారులో పోచమ్మ దేవాలయం నుంచి పొలాలకు వెళ్లే రహదారి దెబ్బతిన్నదని గ్రామస్తులు కాంగ్రెస్ జిల్లా మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్‌కు తెలిపారు. ఆయన ద్వారా సమాచారం అందుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి తాత్కాలికంగా మట్టి పోసి రహదారిని సరిచేయించారు. దీంతో గ్రామస్తులు, రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# మురికి కాలువల శుద్ధీకరణకు శ్రీకారం 'పరిశుభ్రతకు ప్రాధాన్యం'

## వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

జనోదయ : వరంగల్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" లో భాగంగా గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మురికి కాలువల శుద్ధీకరణ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై మినీ జేసీబీ సహాయంతో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వర్ధన్నపేట పట్టణాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిశలు కష్టపడుతున్న పారిశుధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని తెలిపారు.గతంలో మున్సిపాలిటీలో ఉద్యోగాల విషయంలో కొంతమంది వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చి తర్వాత తొలగించారనే విషయం తన దృష్టికి వచ్చిందని, ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో జనాభా ప్రాతిపదికన అవసరమైన పారిశుద్ధ కార్మికులను నియమించే అంశంపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఓరుగల్లు నగర అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఆ పనులకు సంబంధించి 250



మంది కార్మికుల పోస్టులను మంజూరు చేయాలని ఇటీవల ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. పరిశుభ్రత అత్యంత ముఖ్యమని, పారిశుద్ధ కార్మికులతో సమావేశం నిర్వహించి వర్ధన్నపేటను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే స్వయంగా రైతులతో సమావేశమై సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు, ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించబడతాయని, నిరంతరం ప్రజల కోసం కష్టపడుతూ వర్ధన్నపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతవత్ శీభారాణి- రాజేందర్, కౌన్సిలర్స్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లికి పూజలు





జనోదయ : మందమర్రి

మండలం లోని వెంకటాపూర్ గ్రామపంచాయతీలో కొలువైన పోచమ్మ తల్లికి గ్రామస్థులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కొని గురువారం గ్రామస్తులు వార్డ్ సభ్యురాలు వేల్పుల మహేశ్వరి -సాగర్ ల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చిన మహిళలు ముందుగా బిందెలతో నీటిని తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యురాలు మహేశ్వరి మాట్లాడుతూ ఉగాది పండుగ రోజున అమ్మవారిని అభిషేకించి పూజలు నిర్వహించడం గ్రామంలో ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించడం ద్వారా గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటారన్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దామరంచ గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

జనోదయ : చెన్నూరు

గడిచిరోలి డిస్టిక్ ఐరి తాలూకా దామరంచలో తెలంగాణ మహారాష్ట్ర అని తేడా లేకుండా వందలాది భక్తులు.ఎల్లమ్మ బోనాలు ఘనంగా జరిపారు. ఆ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అక్కడ ఉన్న పూజారి కి ఒంట్లో ఉన్నా.ఏ.రోగానికైనా చెట్ల మందులు ఇచ్చి భక్తుల హృదయాల్లో నిలిచిపోయాడు చంద్రపూర్ మహారాష్ట్ర గర్చురెల్లి, డిస్టిక్ అదిలాబాద్ మంచిర్యాల్ గోదావరిఖని భూపాల్ పల్లి నుండి భక్తులు ఎల్లమ్మ టెంపుల్ కు వందలాదిమంది తరలి వస్తున్న భక్తులకు ఒంట్లో ఉన్న అన్ని రోగాలకు ఆయుర్వేదిక్ మందులు కిడ్నీ జబ్బులకు కూడా మందులు ఇస్తానని హాస్పటల్లో లక్షల రూపాయలు పెట్టకండి అని అంటున్నాడు. డబ్బులు ఆశించకుండా వైద్యం చేస్తున్నాడు. మనమే ఇంత దూరం నుంచి వెళ్ళాము కదా అని 100 .200 మనమే బలవంతంగా చేతిలో డబ్బులు పెట్టిన తీసుకోవడం లేదు.గుడిలో ఎల్లమ్మ దగ్గర పెట్టండి అని నా చేతికి



డబ్బులు వద్దు అని అంటున్నాడు నాదగ్గర శరీరం మీద ఆహ్వారించి జనానికి మంచి చేయాలని ఎల్లమ్మ చెప్పినట్టు నేను చేస్తున్నాను నా వలన జనాలకు మంచి అయితే చాలా సంతోషమని అంటున్నాడు ఆదివారం, బుధవారం, గురువారం, ఈ మూడు వారాలు దామరంచ ఎల్లమ్మ టెంపుల్ కు రావలసిన వారాలు అదేవిధంగా దామరంచ వెళ్లే దారిలోనే కమలాపూర్ ఎలిఫెంట్ పార్క్ కూడా ఉంది ఎలిఫెంట్లను కూడా మనము చూడవచ్చు.

# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

## ఉగాది పచ్చడి పంపిణీ

**జనోదయ : మందమర్రి**

పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ను పార్టీ పట్టణ అధ్యక్షులు జంగిలి రవీందర్ ఆవిష్కరించారు. గురువారం పట్టణం లోని పాత బస్టాండ్ జయ శంకర్ సార్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి అనంతరం ప్రజలకు ఉగాది పచ్చడి, భక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకునే నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఓ రాజశేఖర్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ బండారు సూరిబాబు, సీనియర్ నాయకులు, ఎండి అబ్బాస్, మద్ది శంకర్, కొంగల తిరుపతిరెడ్డి, బోరిగం వెంకటేష్, బర్ల సదానందం, మేడిపల్లి మల్లేష్, కనకం రవి, భూపెల్లి కనకయ్య, నల్వాల సమ్మయ్య, పల్లె నర్సింగ్, పూసల ఓదెలు, దాసరి రాజనర్సు, కొండల రావు, శివ నాయక్, శేఖర్ యాదవ్, మొగరం శ్రీనివాస్, ఒద్దం సాగర్, రవి వర్మ, మజార్, తోగరి





వెంకన్న, లింగమూర్తి, కొడం శ్రీను, యువ నాయకులు బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్,వీణ ముస్తఫా, మారం రామ కృష్ణ, బెల్లం అశోక్, దాసరి నవీన్, సీపెల్లి సాగర్, మాసు వెంకటేష్, అఖిలేష్ పాండే లు పాల్గొన్నారు.

## ప్రజాసేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు



**జనోదయ : మందమర్రి**

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాదిని పురస్కరించుకుని గురువారం పట్టణం లోని మార్కెట్ ప్రాంతంలో ఉగాది పచ్చడి, బచ్చాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడారు. ఉగాది పండుగను ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉగాది పచ్చడిలోని ఏడు రుచులు జీవితం లోని కష్టసుఖాలను సూచిస్తాయని, వాటిని సమానంగా స్వీకరించి ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ ఉపాధ్య క్షులు సుద్దాల ప్రభుదేవ్,జిల్లా అధ్యక్షులు నందిపాటి రాజ్‌కుమార్,సభ్యులు సుందర్,జావిద్ పాషా,రాజు, కప్పలనవీన్,హర్షిత్,మామిడి అజయ్,పృధ్విలు పాల్గొన్నారు.

## తాటి చెట్టు మీద నుంచి పడి వ్యక్తి తీవ్ర గాయాలు

**జనోదయ : గంగాధర**



బూరుగుపల్లి గ్రామంలో సోమవారం జరిగిన ప్రమాదంలో దూలం పర్శరాములు గౌడ్ అనే వ్యక్తి తాటి చెట్టు మీద నుంచి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఘటన అనంతరం గ్రామస్తులు వెంటనే స్పందించి అతనిని సమీప ఆసుపత్రికి తరలించారు. తలకి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో హైదరాబాద్ నిమ్స్ కి తరలించారు. బుధవారం రోజునా బ్రెయిన్‌కి సర్జరీ నిర్వహించారు. ప్రస్తుతం ఆయన వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆయన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

# కేటీఆర్‌కి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర

**జనోదయ : వరంగల్ ప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావును కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీతో బీఆర్ఎస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్‌లో మానసిక దివ్యాంగుల సమస్యలపై పోరాటం చేస్తా

**పారిశ్రామిక వ్యాపారవేత్తలు సిఎస్ఆర్ నిధులు సేవా సంస్థలకు మళ్లించాలి**

**ఫిజికల్, మెంటల్ దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు కోసం శాసనసభలో కృషి చేస్తాలి**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జనోదయ : వరంగల్ ప్రతినిధి**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హన్మకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుటుంబ సమేతంగా ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు.కడియం ఫౌండేషన్ ద్వారా చిన్నారులకు కొత్త బట్టలు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ, ఎమ్మెల్యే స్వయంగా పిల్లలకు భోజనం వడ్డించి మానవతాదృక్పథాన్ని చాటిచెప్పారు. అదనంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.25 ఏళ్ల అనుబంధం... నిరంతర సేవ మల్లికాంబ మనోవికాస కేంద్రంతో కడియం కుటుంబానికి దాదాపు 25 ఏళ్ల అనుబంధం ఉందని వారు పేర్కొన్నారు. ప్రతి ఏడాది పండుగలు, ప్రత్యేక రోజులు ఇక్కడి చిన్నారుల మధ్య జరుపుకుంటూ బట్టలు, ఆర్థిక సహాయం,




అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ.. అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా విద్యార్థులకు బట్టలు అందజేసి, లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మానసిక దివ్యాంగులపై సమాజంలో ఉన్న అపోహలు, వివక్ష తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధార్ లింకేజీ సమస్యల కారణంగా పలువురు దివ్యాంగులు పెన్షన్, వైద్య సదుపాయాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఆటిజం వంటి సమస్యలపై అవగాహన కార్యక్రమాలు పెంచాల్సిన అవసరం ఉందని, ఇలాంటి సేవా సంస్థలకు దాతలు ముందుకు రావాలని ఎంపీ పిలుపునిచ్చారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలోని ప్రతి వర్గం గౌరవంతో జీవించేలా చేయడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఉగాది పచ్చడిలా జీవితం సుఖదుఃఖాల సమ్మేళనమని, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాల



ని ఎంపీ సూచించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మల్లికాంబ మనోవికాస కేంద్రం సమస్యలను 25 ఏళ్ల క్రితమే తన దృష్టికి తీసుకువచ్చినప్పటి నుంచి ఈ సంస్థకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని తెలిపారు. మానసిక దివ్యాంగ చిన్నారుల కోసం పనిచేసే సంస్థలకు ప్రభుత్వ సహాయం మరింతగా అవసరమని పేర్కొన్నారు. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా పరిశ్రమలు, వ్యాపారవేత్తలు ఇలాంటి సంస్థలకు తోడ్పాటు అందించాలని కోరారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దివ్యాంగుల భద్రత, సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని అన్నారు. అలాగే మరిన్ని ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. గురువారం ఉగాది సందర్భంగా దాదాపు 200 మంది చిన్నారులకు కొత్త బట్టలు అందజేసి, ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా కడియం ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రామలీల, కళ్యాణ్, మాజీ కార్పొరేటర్ మాధవి, ఎమ్మెల్యే సతీమణి వినయ రాణి తదితరులు పాల్గొన్నారు.

జనోదయ



# వరంగల్‌లో అలరించిన పంచాంగ శ్రవణం

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆకారపు దేవస్థానం







జనోదయ : వరంగల్ ప్రతినిధి

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం ఆకారపు వారికి స్టేషన్ రోడ్డు వరంగల్ లో గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దేవస్థానం ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ పంచాంగ శ్రవణం చేశారు. గురువు రాజు కావడం వల్ల ప్రజలు సుఖశాంతులతో ఉంటారని, ప్రజలకు రాజులకు పరస్పర అవగాహన ఉండి ప్రజా రంజకంగా పాలన ఉంటుందని అయితే ఏడు శుభగ్రహాలు రెండు పాపగ్రహాలు నవ నాయకులుగా వ్యవహరించడం వల్ల కొంత రోగ భయాలు యుద్ధభయాలు ఉంటాయని క్రీడారంగంలో మరియు ఆర్థిక రంగంలో భారత్ పై చేయి లో ఉంటుందని అనేక మైనటువంటి పరిశ్రమలు ఏర్పడి యువతకు ప్రాధాన్యం ఏర్పడుతుంది. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తారు. మొత్తం మీద సర్వతో అభివృద్ధి జరిగి దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఆకారపు హరీష్ కుమార్ – స్వాతి దంపతులు మరియు సంతోష్ కుమార్, వేణుమాధవ్, మల్లికార్జున్, సాగర్, మరియు నాగలక్ష్మి, విజయ, ఉమారాణి, పాల్గొన్నారు. ఆలయ ఈవో పి కిషన్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.శ్రీ కనకదుర్గ  దేవాలయంలో–పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి, ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ శ్రీ మహాకాళి మహాలక్ష్మి మహాసరస్వతి స్వరూపిణి నర్సంపేట్ రోడ్ లోని కనక దుర్గ దేవాలయం లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు పంచాంగ శ్రవణం కార్యక్రమం శ్రీ కనకదుర్గ దేవాలయ అధ్యక్షులు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో అర్చకులు నాని శర్మ వంశీ శర్మ ల నేతృత్వంలో పంచాంగ శ్రవణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొని పంచాంగ శ్రవణం వీక్షించారు అర్చకులు నాని శర్మ వంశీ శర్మలను సన్మానించిన దేవాలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు





జనోదయ : మందమర్రి

పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది వేడుకల్లో భాగంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో కాపు సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు మిట్ట లక్ష్మణ్ పటేల్, ప్రధాన కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి లు మాట్లాడుతూ, ముందుగా ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది అంటే రైతన్నలకు ఎంతో గొప్ప పండుగ అని, కాపులందరూ ఈ తెలుగు సంవత్సరాన్ని రాష్ట్రంలో ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు. పట్టణంలో సైతం ప్రతి ఏడాది కుల బాంధవుల సహకారంతో గత దశాబ్ద కాలంగా ఈ పండుగను అత్యంత సంతోషాలతో నిర్వహించుకుంటున్నామని, ఇదే ఒరవడి ఎల్లవేళలా కొనసాగాలని ఆకాంక్షించారు. సంఘంలో ఎలాంటి భేషజాలు లేవని అందరం ఒకటేనని, ఈ ఉగాది స్ఫూర్తితో మున్నూరు కాపుల ఐక్యత మరింత బలోపేతంగా కొనసాగేందుకు యువ నాయకత్వం ముందుకు వచ్చి, జిల్లా, మండల వ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతంగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉండాలని, ఉంటాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాకం సంతోష్, మాదాసు కుమార్, గాండ్ల సంజీవ్, బద్రి సతీష్, తోట సురేందర్, సాతాని శ్రీనివాస్ రెడ్డి, బేర వేణుగోపాల్, కదారి శ్రీధర్, నారా లింగయ్య, శ్రీనివాస్, సంగతి సంతోష్, తుపాకులు శ్రీనివాస్, నల్లుల శంకర్, పాదం రవీందర్ లు పాల్గొన్నారు.

# ముస్లిం కమ్యూనిటీ కి రంజాన్ తోఫాల పంపిణీలో నిర్లక్ష్యం

### 15,16,17 డివిజన్‌లలో రంజాన్ తోఫాల సకాలంలో అందించాలి

### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్



జనోదయ : వరంగల్ ప్రతినిధి

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు పంపిణీ చేయాల్సిన రంజాన్ తోఫాల విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నదని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీ ఆర్ ప్రభుత్వ హయాంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పదేళ్ల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రంజాన్ తోఫాల పంపిణీ సమర్థవంతంగా జరిగిందని గుర్తుచేశారు. నియోజ కవర్గ స్థాయిలో దాదాపు 3000 కు పైగా ముస్లిం కుటుంబాలకు తోఫాలు అందించగా, ఒక్క 16వ డివిజన్‌లోనే దాదాపు 100 కు పైగా కుటుంబాలకు పంపిణీ జరిగిందని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో రంజాన్ పండుగ సమీపిస్తున్న తోఫాల పంపిణీలో ఆలస్యం జరుగుతున్నందున, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాలు సకాలంలో అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రంజాన్ వంటి పవిత్ర పండుగ సందర్భంగా లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని  కోరారు.

# పొన్నారంలో ఘనంగా ఉగాది వేడుకలు



జనోదయ : మందమర్రి

పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు మండలంలోని పొన్నారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం గ్రామస్థులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈద లింగయ్య నివాసంలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకలకు గ్రామ సర్పంచ్ పెంచాల మధు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలలో పాల్గొని గ్రామస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగను గ్రామస్థులు సుఖ సంతోషాలతో జరుపు కోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఉగాది పచ్చడిని సేవించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంకే లక్ష్మి శ్రీనివాస్,మాజి వార్డు సభ్యులు గడ్డం రోజా శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు పొంది ట్రైనింగ్‌కు వెళ్తున్న విద్యార్థులను అభినందించిన కలెక్టర్



### 20 మంది విద్యార్థులు ట్రైనింగ్‌కు ఎంపిక

జనోదయ : మంథని

జిల్లాలోని బాలికలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో 20 మంది అమ్మాయిలను హైదరాబాద్‌లోని గో ఫ్లై ఇంటర్నేషనల్ వద్ద 6 నెలల ఎయిర్ హోస్టెస్ ట్రైనింగ్‌కు పంపించారు.ఈ ట్రైనింగ్ ద్వారా ఇప్పటికే 12 మంది అమ్మాయిలు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా యువజన, క్రీడాధికారి సురేష్ తెలిపారు. జిల్లాలోని బాలికలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.ఇకపై కూడా ఈ ట్రైనింగ్‌కు సంబంధించిన అన్ని ఖర్చులను జిల్లా పరిపాలనే భరిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఈసందర్భంగా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో గో ఫ్లై డైరెక్టర్ విశ్వరూపిణి, వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్, ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కమిటీ ఎంపిక





### జిల్లా కన్వీనర్‌గా కొలుగూరి విజయ్

జనోదయ : మందమర్రి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ గా పట్టణానికి చెందిన కొలుగూరి విజయ్ కుమార్  నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం  ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫోరం జిల్లా కో కన్వీనర్లుగా సుంకర లక్ష్మణ్ రావు, సుంకరి సదానందం, మడిపల్లి వెంకటేష్ గౌడ్ లను నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లాలో తెలంగాణ ఉద్యమకారులను ఐక్యం చేస్తూ, తెలంగాణ పునర్నిర్మాణం కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం కొలుగూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో తెలంగాణ ఉద్యమ కారులందరినీ ఐక్యం చేసి, రాష్ట్ర పునర్నిర్మాణానికి, ఫోరం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.